మాతృపూజ

ఆంధ్రరత్నము:
దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
గారి జ్ఞాపకార్థము

*

ప్రకాశకులు:
రామ్ జేయ్ అండు కంపెని,
13. తంబుచెట్టి వీధి,
మద్రాసు.

వెల ౦-౪-౦

ప్రథమ ముద్రణము

౧౯౩౭

పియ ణాలగి

సు.

ఆరాధకులు—	కుసుమములు.
రాయప్రోలు సుబ్బారావు	జన్మభూమి. ఆంధ్రమాత.
అబ్బూరి రామకృష్ణారావు	స్వచ్ఛంద ప్రయాణము.
విశ్వనాథ సత్యనారాయణ	ముఖలింగము. కొండవీటిపాగమబ్బులు.
దువ్వూరి రామిరెడ్డి	నైవేద్యము. సేవ.
పురిపండా అప్పలస్వామి	పద్మనాభము. సత్యాగ్రహులు.
కవికొండల వేంకటరావు	ఉయ్యాలా! దంబాలా! జాతీయ గీతిక.
[illegible]రగా వేంకటరామయ్య	నాజన్మభూమి. దొరవు నీ వయ్యెదవురా
[illegible]వరాజు వేంకట అప్పారావు	మాగాంధి.
[illegible]ర్వతీశ్వర క[illegible]	దం[illegible]నము

*

మాతృ పూజా ధ్యాన తత్పర
మతి పవిత్ర స్నాతు డవు నై
విశ్వమందిర పుణ్య భూమికి
వెడలి రావోయి !

జన్మభూమి

ఏదేశ మేగినా ఎందుకాలిడిన
ఏపీఠ మెక్కినా యెవరెదు రయిన
పొగడరా నీతల్లి భూమి భారతిని
నిలుపరా నీజాతి నిండు గర్వమ్ము

లేదురా యిటువంటి భూదేవి యెందు
లేరురా మనవంటి ధీరు లింకెందు.
ఏ పూర్వపుణ్యమో ఏ యోగబలమొ
జనియించినాడ వీ స్వర్గలోకమున

ఏ మంచిపూవులన్ ప్రేమించినావో!
నిను మోచె నీతల్లి కనకగర్భమున
సూర్యుని వెలుతురు సోకు నందాక
ఓడల జెండాలు ఆడు నందాక

నరుడు ప్రాణాలతో నడుచు నందాక
అందాక గల యీ యనంత భూతలిని
మనభూమివంటి కమ్మని భూమి లేదు.
తమతపస్సులు ఋషుల్ ధారబోయంగ

మాతృపూజ

చండవీర్యము శూరచంద్రు లర్పింప
రాగదుగ్ధము భక్త రాజు లీయంగ
భావసూత్రము కవిబాంధవు లల్ల
దిక్కుల కెగఁదన్ను తేజంబు వెలుఁగ

జగముల నూగించు మగతనం బెగయ
రాలుపూవులు సేయు రాగాలు సాగ
సౌందర్య మెగఁబోయు సాహిత్య మొప్ప
వెలిగిన దీ దివ్య విశ్వంబు పుత్ర
దీపించె నీ పుణ్య దేశంబు పుత్ర

అవమాన మేలరా! అనుమాన మేల
భరతపుత్రుఁడ నంచు భక్తితోఁ బలుక!

రాయప్రోలు సుబ్బారావు

ఆంధ్రమాత

శ్రీ లింపొందగ యావ దాంధ్రజనమాతృక్ష్మాతలీ నూత్నతే
జోలీలామృతమాని, దద్బలవద్గాత్మైక్యంబునన్ తావకో
ద్వేలప్రాక్తనకీర్తిగీతముల నర్థిం బాడు నీ పుత్రవు
త్రైలోకమ్మున కేమిఁ దెల్పెదవు సందేశంబు నాంధ్రావనీ!

ఆశల్ కౌతుకపూర్ణచంద్రికలుపూయన్ దుర్దినాచ్ఛాదమా
కాశమ్మున్ విడిపోవ, నూతనకళోత్కర్షాప్తిమై మాతృపూ
జాశోభల్ దయివారు నీశుభదినోత్సాహంబు నీక్షించి, నీ
యాశీర్వాదము లిమ్ముపుత్రులకు నంబా! యాంధ్రదేవీమణీ!

తేటల్ దేరెడు కాంతిపూరముల నుద్దీపించు ముత్యాల ము
ప్పేటల్ వోలె ద్వదీయకంఠమున శోభింపుల్ నిగారించు, చే
నాటన్ జీవనరోషణల్ గనని కృష్ణాగౌతమీభద్రలన్
గాటంపుం దమిఁ ద్రావువార మిదె కాంక్షాక్షీరమాంధ్రావనీ !

ఆచాళుక్యనృపాలరత్నముల వియ్యమ్మంది, శ్రీకాకుళ
క్ష్మాచక్రేశులలాలనల్ వడసి, కృష్ణప్రాజ్యసామ్రాజ్యపీ
ఠీచంచజ్జయకన్యతో సరసగోష్ఠిన్ ప్రొద్దువోఁబుచ్చు నీ
పాచీనాభ్యుదయమ్ము నెన్నెదరు గర్వస్ఫూర్తితల్లీ! సుతుల

ద్యన్నోన్మహానమై, కుమారజనగర్వోద్రేకమై, యుత్రిలిం
గోద్యానాప్తమధూదయమ్మగు నవీనోత్సాహపున్ వేళ, —

మాతృపూజ

విద్యారణ్యయుగంధరాదుల యశోవీర్యమ్ము లగ్గించు, చీ
విద్యాస్నాతకు లాసఁజేసెదరు, దేవీ! సంప్రసాదింపవే.

జారినదేశగౌరవముఁ జక్కనదిద్ది, మహాంధ్రమంతలీ
భారము శ్లాఘనీయముగఁ బాలనఁజేసి సమాన రాష్ట్రముల్
కూరిమి నాసఁజేయ, తెలుగుం బుడమిన్ గణుసేయరయ్య, దీ
వ్యారతి నాంధ్రపుత్రులు! జగజ్జనధర్మమె దృష్టినిల్పుచున్.

ఉల్లాసమ్మున మాతృసేవ పయిపై నుత్సూతంబాగంగ నా
పల్లీపక్కణదిగ్దిగంతర శలీ పర్యంత వేంగీభువిన్,
జల్లుండాంధ్రమహాద్యమప్రథమపూజాపుష్పముల్ ప్రేమపుం
ద్రోళ్ళంగట్టుఁడు యావదాంధ్రజనసంతానమ్ము నాపైహితుల్.

రణరక్తబంధురారుణమైన ఖగ్తి
క్కన కత్తికడిగిన కదనభూమి
శ్రీనాథురవికాస మయిన యా సుకవి పో
-ఖివి ప్రశాంతిగనిన చోటు
~రాగి కబ్రపుఁ బొడ్లియుల్లైన
ము వెలిం... తలమ్ముల
... —శ్రీ
తా...

మాతృపూజ

పాడయి శిలావశిష్టమై ప్రాప్తకాల
మనుభవించుచు, నుండియు నక్కటకట
బ్రతికిచెడ్డ యాంధ్రుల పూర్వవైభవంబు
చాటెడిని నాలకింపుడు శాంతమతులు!

కలదాంధ్రోద్యమ వల్లి కాకసును రేఖామాలికా కాంతి తుం
దిలశోభాంకురపుంజముల్ భరతమాతృస్ఫీతచూడామణీ!
కలితచ్ఛాయ లనందగింపఁగల భాగ్యంబింక, నీసాంగమం
గళకళ్యాణముఁ బాడఁ బుత్రికలె వేడ్కన్ వత్తురా నాటికిన్.
సంతోషింపగదమ్మ! యాంధ్రజననీ! సారస్వతస్నాన వి
శ్రాంతిప్రీతుల, నీదుపుత్రకుల, దీక్షాబద్ధులంజూచి ని
శ్చింతన్ సోదరులార! భూజననిఁ బూజింపుండు బ్రహ్మర్షణో
దంతవ్యక్తి మనోబలమ్మునదథాస్తంచున్ ఋషుల్ పల్కఁగన్.

రాయప్రోలు సుబ్బారావు.

స్వచ్ఛంద ప్రయాణము

దివ్యయువతుల సంభాషణము

సానుమతి

విడివడుటోర్వజాలని నవీనమనఃప్రణయమ్ము లట్లు స్త్రీ
పురుషుల పరస్పరప్రణయమోహానవహానలలందడంగి వి
చ్చొడుకమలమ్ము వోలె నదె! చేరువఁదోచెను నేలఁజూపు మ
హ్హూడమి విశుద్ధులౌ భరతపుత్రులగాంచినతల్లి నెచ్చెలీ!

వాడనిపారిజాతసుమవల్లరులం దగిలించుకొన్న మా
వాడలనాకవీథికలు వాడినపూవులవోలె శోభలక్
గోల్పవె, భారతీయపృథివీస్థలిసంతయుఁ బ్రాకి నేను తూ
గాడఁ వసంతరోచిరుదయమ్ముల మిన్నులఁబాడఁ గోకిలల్?

పిచ్చివాదములందు రాగములు పుష్పింపంగ స్వచ్ఛంద శో
భాచిహ్నంబులు వింతలై నయననిర్వాణమ్ము నందించుచున్
లేచెన్ మంటలవోలె నెల్లెడల; పల్లీపట్టణమ్ముల్ ప్రభా
ధౌచిత్యమ్ముల వెల్గించెను సపర్యల్ జూడు మాయమ్మస్త్రీ!

మధుర

జ్యోత్స్నాపీసేచనమున స్వచ్ఛమ్ములైన
జీవనముల హిమాలయశిఖరనీడఁ

మాతృపూజ

గడపునా నాగరికులకేర్పడనె యెట్టి
పావనములగు జాతీయబాంధవములు !

ఏనిబిడాటవీస్థలుల, నేగుహలందు నెఱుంగరాని యే
మానులపర్ణశాలల నిమంత్రితవై యెటదాగియుంటివో
యీనవకావ్యశోభ! పొలియించిన స్వేచ్ఛల కీడ్చువాహినుల్
వీనులకింపుగాగ వినిపింపగ పాటల నెప్డునేర్చెనో ?

సానుమతి

భానుడుపుట్టి యస్తగిరిపై నినుడించె, సుధాకరుండు మం
దానిలుఁ బాలవెన్నెలలయం దపగించిచనెన్; గభీర గం
గానదిశీతగర్భమున గానముపోలె నడంగి యుండె వి
జ్ఞానము లోకమందు, గగనప్రభ లేచనొడాగె మబ్బులన్.

పూయనిపూవులందడగు పుష్పపడిరీతిని, సందెచీకటుల్
మూయనివేళ శ్యామలనభోమణియందలి కానరాని తా
రాయువదీప్తులట్టులు సరస్వతిమిన్నకయుండె, నంతకా
లాయతిఁ బెంచుకొంచు కవితార్ద్రిముళై చనుదెంచె గీతముల్.

ఆనందమ్మున నైక్యమై యపుడు బృందారణ్యముల్లాడె, వి
జ్ఞానమ్మెల్లెడనల్లుకొట్టునటు చైతన్యవిద్యాసముల్
గానమ్ముల్ వ్యాదజల్లి, రాఘునికగంగాతీరసంవాసులే
యేనోములు పచరించియుందురొకో దేవీ! యీశుభప్రాప్తికై.

క. వీరవ్రతకంకణు లవి
వాహులు గీతాకుమారవరు లీశ్వరు లీ
భారతపుత్రకులే, హిమా
దూరము తలఁదాల్పఁదగు వారలు నయవేత్తల్.

చేసిన రాజకృత్యములు సింధునదీతటులందు నెన్నఁడో
మాసియు నేటికిన్ స్మరణమాత్రన సంగరలక్ష్మికందఱన్
దోసిలులొగ్గఁ జేయు కొలమ్ముల్లు; వా విజయప్రబోధ వి
ద్యామతులున్న వాసములు నల్లవివో! హిమవంతు చేరువల్.

గీ. నర్మదాశుభ్రవీచికణమ్ములందు
నిండియుండు స్వేచ్ఛాపురంధ్రీమతల్లి
ఋషులనోటఁ బాడిన స్వాతంత్ర్యస్తవములు
గాలి నడఁగిన కోకిలగాన పట్లు.

ఈవిమలప్రదేశమున నెందఱు పాడఁగలేదు లోకలీ
లావిదులై ప్రఘోషసరళమ్ముగ పాటల, జన్మభూమికిన్
సేవకులై మఱెందఱు రచింపఁగలే దెవరింపరాని తే
జోవిభవమ్ముచే ప్రజలదోప్పులయం దనురాగబంధముల్.

అల్లదె! యాంధ్రభూమి! సమరావనులన్ జయశంఖమెత్తు రా
ట్టల్లజులంచుఁ గల్గిన స్వతంత్రతలుపోయెడునేల; శేముషీ

పల్లవితమ్ములౌ సరళభావములం దొకక్రొత్త రీతిగా
నల్లినసీమ భారతమహాహిమమండలి గానగీతులన్.

గీ. చదువు లాధారమైన తేజమ్ములోనఁ
పౌరుషమ్మాశ్రయమైన విద్వత్త్వమ్ములోన
సాహితీస్నేహితులగు రాజప్రముఖుల
సంతతి కసాధ్యమనెడు విచారమేల?

మధురిక

వెదురుల వేడియూరుపులు పిట్టలార్చుకుహాహారవమ్ములున్
గదసి మహానిలమ్మున నొకానొకమేళనమొంది యేకమై
పొదలెడు నస్ఫుటారవము పోలె క్రమమ్ముగఁ బ్రాకుసేమహా-
భ్యుదయము లావరించిన విభూతి యనన్యమనోజ్ఞమంగనా!

సానుమతి

పూచియుపూయకున్న సుమముల్సుడిగాడ్పులవిచ్చిపోల్చి, స్వే
చ్ఛాచలనమ్ములందు నవశమ్మగు లేఁతమనమ్ములోడ చె
ల్లాచెదరైన సాధనములన్ దమకమ్మున చక్కఁబెట్టుకోఁ
జూచెదరిప్డు పోయిన యశోవిమలాంకము లాసఁ జేయుచున్.

గీ. వెన్నెలలురాలు నడుగుమోపినక్షణాన
నయనముల విషాదములకు నవ్వులొలయు
నామెచనుదెంచె నుదయలక్ష్మమ్మతల్లి
పూలపేటిక కుడిభుజమ్మునఁదగిల్చి.

అబ్బూరి రామకృష్ణారావు.

ముఖలింగము

దేవమాతృకలు వర్ధిత హేమకేదార
ఖండషణ్యాము లిందు పండెనేమొ
తెలుగు కళింగరాజుల గుండెనెత్తురుల్
గడగి రక్షాకీక్ష కదలెనేమొ
శ్రీగంధ కస్తూరి కాగురుద్రవ్యమ్ము
లిట దిగంతముల వాసించెనేమొ
శూరగంగైకొండ చోడుతో నీచోటు
వియ్యాలబిగువులు బిగిసెనేమొ
దక్షవాటీపురీ కవిరాక్షసుండు
ప్రళయవహ్ని శిఖాధూమ పటల మమృత
బిందుశైత్యమ్మొకవాక్కు నందు నిచట
బిట్టు మండించి శీతలింపించె నేమొ.

ఈచోట తొలినాడు ప్రాచీసతిముఖాబ్జ
మున నెట్టి కుంకుమబొట్టు దిద్ది
ఈనేలను కళింగ భూనాథశౌర్యాన
ల జ్వాలధూమనైల్యములు గృమ్మి

ఈపవిత్రధరిత్రి నోపి త్రైలింగరా
జ్యశ్రీసుధాప్రవర్షంబు గురిసి
కడగి యిచ్చటి మంటిగడ్డలు సైతమ్ము
నవమృగీమదవాసనలు విదిర్చి

వేంగి విషయేశ చాళుక్య విభులతోడ
మనసులో సన్నదమ్ములతనము కలిపి
మును పెంచెటి, తెల్గురాణించుకొనియె శౌర్య
లీల నృపలీల యీముఖలింగభూమి.

గీ. ఆ దినాల నెంతటి నిశితానురాగ
మవు కళాశిల్పములను విద్యలను చూడ
పగటివేసాలకొరకు తూర్పారంబట్టె
ప్రాణములను కళింగ గంగరాజులైరి.

చరిత తరంగముల్ కలసి జేబులువారిన వంశధారలో
తరుమునువచ్చె తెల్గుల ప్రతాపశిఖల్ ముఖలింగనాథు క
న్నరిమిన నిప్పుకల్ మిసల నొక్కదినాన, కళింగగాంగు తే
లి రనిన నాళ్లనేటి కనులే పొనుపడ్డవి తెన్గు నిప్పుకల్.

ముఖలింగప్రభురాజు ముద్దునవలామొక్కంటి క్రొన్నిప్పుకల్
ముఖరీభూతవియత్పథభ్రమరితాంభోవంశధారాపయః

మాతృపూజ

సఖిశైత్యముచేత చెమ్మగిలి దీక్షాసంగృహీతవ్రతా
పఖిరాంశుల్ కుదిరించుకొన్న యవి కావచ్చుగా మిథస్స్పర్శచే.

ఇచటి నాగావళీప్రచురవర్షాంభస్త
రంగముల్ వంశధారాజలములు
తరగెత్తిన మహేంద్రతనయాసుపాథస్సు
లోకసాగరగా పొంగి యుడికిపోయి
గౌతమీకృష్ణవేణీతరంగములు తా
రాధ్యమ్ము నందు నైక్యము భజించి
పల్లకమ్ముజలాల గుబుగుంగుబురులై
పెన్నతరంగముల్ పెరిగిపోయి

తెలుగునదులెల్ల పొంగెత్తి ప్రళయవారి
కెరలివడి తెల్గునేల ముగించనిమ్ము
నేటితో, నస్వతంత్రతా నియతమైన
యీ బ్రతుకు తెల్గువారు భరింపలేరు.

విశ్వనాథసత్యనారాయణ.

కొండవీటిపొగమబ్బులు

దగ్ధాంధ్రరాజ్యనిత్యవిఘాత ధూమమ్ము
వలెఁ గొండబురుజుల కెలన లేచి
బురుజుకొమ్ముల వీడి పోలేని రెడ్ల కీ
ర్తివోలెఁ బెనురాళ్ల నతుకులుపడి
రెడ్లకందావెన్క ఱేఁగు వంటింటి పె
న్పొగవోలె గుమురులై ముందుసాగి
ద్రాగ్ధావదాంధ్రస్వతంత్రతారమువోలెఁ
గొండ లంటీయంటకుండఁ బోయి

శ్యామలీభవ ద్గ్రాసఘాసాదనార్థ
మొలయు వెల్లావుల కదంబములుగ నిలిచి
కొండకొమ్ములులో డాఁచుకొన్న క్రొత్త
క్రొత్తపొగమబ్బు లలమె నీకొండకొసల.

ఒక రెడ్డి సభ తీర్చియున్న కొండకు వాలు
కొసలతో ముత్యాల గొడుగుపట్టు
ఒక రెడ్డిమూర్తి పోలిక తీరియున్న కొం
డకు కోసగా కిరీటమ్ము పెట్టు

మా తృ పూ జ

ఒక్కయంతఃపురవధూత్ప్రేక్షితుఁజను బురు
జున సన్నమేలిముసుంగు తొడుగు
ఒక తెల్గుబంటు శీవికి ముద్రగొనియున్న
బురుజుపజ్జ మహాసివోలె వ్రేలు
ఈజగా పొగమబ్బులు రాజసేన
మఱచిపోలేవు రసధునీమహితమూర్తు
లేము లెక్కించుచుంటిమి యెన్నినాళ్లు
చనెనో అనివందలేళ్లుగా చాఁచుకొంచు.

అస్మదగ్ధాతిథేయారబ్ధములు రెడ్ల
భువి వంటశాలల పొగ లటంచు
అచట శ్రీనాథకావ్యశ్రోతలగు మాకు
పఱచిన పందిళ్లపఱపు లంచు
కొండకొమ్ముల తీర్చికొని నిల్చియున్న యాం
ధ్ర భటాళిశిరగంధా లటంచు
ఉత్సవాగతజన మ్మొఁగి పోఁ గొండకొ
మ్ములఁదొంగి కనురెడ్లముగుద లనుచు
మున్ను గుఱ్ఱాల దూకించుకొన్న చోట్ల
నడుగడుగునందు పాతంబులైన మాకు

మాతృపూజ

నప్పుడప్పుడు తలలెత్తి నంత కొండ
కోనలమబ్బులు పారవెట్టి విసరులాడు.
ఒకసారి వలిపమ్ము చికిలిముత్యాల యం-
చుల వోలిక నుపత్యకల చరించు
ఒకసారి జఘనభాగోపరిస్రస్త చే
ల విధాన గిరిమొదళ్లఁ బడిపోవు
ఒకసారి గిరిలక్ష్మి మొకముపై మొగలి పు
ప్పొళ్లాఁదుకొన్నట్లు చెల్లరేఁగు
ఒకసారి స్వేదబిందుకములు రత్యాంత
వేళాకుచావృత్తి విస్తరించు

చిఱుత పొగమబ్బు లీకొండసీమ పలుచఁ
బడి, విశీర్ణమై, ధూతమై, తడిసి, రాచ
సిరి యుడిగిపోయినట్టి యీ శిథిల దుర్గ
లక్ష్మి కొనఁగూర్చు వెట్టియలంకృతులను.

అధిరూఢకుం డినేశాత్మజ మఱుస స్వా-
దన గరుత్మన్మండ తధ్వజమ్ము
గజపతి ప్రౌఢోగ్ర కరిఘటా శుండా వి
ధూతాంబు నిచయబిందూత్కరంబు

మాతృపూజ

రెడ్డకీర్తిపతాక శ్రీనాథకవికావ్య
  దూతహంసాధినాథుని గరుత్తు
అలకసవాపాత్రు నంటి రాజనకృష్ణ
  రాయ బాహాగ్రజాగ్రన్మహాగ్ని
ఒకటొకటి గాగ స్మృతి తెచ్చుచున్న వన్ని
చిఱుత లీ పొగమబ్బులు చిందులాడి
కొండవీటి ప్రాగోటపై కొమ్ములందు
నవ్యవక్షేందిరా ధురంధరనిరూఢి.

నిప్పులు చూడ మన్నీ లుత్కలప్రౌఢ
  పాత్రులు బురుజుల పైన లేరు
ఈటెలగ్రుమ్మ శౌర్యేందిరా పుంమూర్తు
  లైన రెడ్డికోటపైన లేరు
గుండెలకత్తులగ్రుమ్మ రాయల రాచ
  యేనికగున్న లీపైన లేరు
అడుగడ్డునకుఁ బ్రాణ మాహుతి గొసగ ద్వాఃస్
  థ్థాన రక్షక భటులైన లేరు
ఓసి పొగమబ్బులార! రండోసి రండు
మీకు మాకిష్టమే యిష్టమాక లేక

మాతృపూజ

రుగవచ్చు రాజులు కొల్వు తీర్చుచోట
రుగవచ్చు రాకన్నెలున్నట్టిచోట.

ంతనిర్భయముగా నీపోగమబ్బులు
జెట్టీల బురుజుపై చిమ్మిరేఁగు
లెక్క లేనట్టి యీ పొగమబ్బులు
మిరియాల తఖతుపై తటిమిపోవు
ంతయడ్డంకి లేకీ పొగమబ్బులు
తారాబురుజుమీఁద దాఁట్లువెట్టు
మాత్ర మాఁకలేక పొగమబ్బులు
కేళిశుద్ధాంత సౌధాళిఁ జొచ్చు
చ్చిపొగమబ్బులార! కోపించిరేని
డ్డవారుసుమీ! మిమ్ము చించికొమ్మ
ఁచిచెండాడిపోదు రడ్డంకిరెళ్లు
ని హానమ్ము లడ్డంకి లేనిరెళ్లు.

డుపుల విలిఖించిరేమొ నా ముక్తాక్ష
రములుగా దుర్గకుడ్యముల నెలసి
చట గ్రుఁగ్గులు పెట్టిరేమొ నాక్లుప్త ము
క్తారేఖగా గిరిస్థలము మెఱసి

ఇట వితాన మమర్చిరేమొ నామృదు మరు
చ్చలితమధ్యమై చదలఁ దీఁచ
ఇట కేళకుళివెట్టిరేమొ నా తుదల శీ
తలపృషత్పరిషించితములఁ గదలి
ప్రాతరనతిక్రమితయామ భానురోచి
రాసమాత్తధావళ్య మర్యాదమైన
లేఁత యీపొగమబ్బు పురాతనంబు
త్రవ్వుచున్నది రెడ్ల యాంధ్రప్రశస్తి.

ఇవి రెడ్లరాజుల యెదలలో పూరించు
కోరాసకోర్కెలు గుములుకట్టి
ఇవి తెల్గుబంటుల యుందుపగింజలై
నాత్మలు పీడ లే కరుగుదెంచి
ఇవియు శ్రీనాథుని యెఱ్ఱప్రగ్గడకావ్య
తకు రానిభావముల్ తరకగట్టి
అవచి తిప్పయసెట్టి వివిరత్నరాశిగా
మలఁచిన ప్రాణముల్ మగిడివచ్చి
కొండవీటి పొలాల్ విడి కోను లేక
ఆశబలమున మగుడు ప్రేతాత్మల వలె

మా తృ పూ జ

పొంరిది నీగిరికొమ్ముల చుట్టుపట్ల
నిట్టి పొగమబ్బులై భ్రమియించు గాక.

నా ప్రాణములకును నీపొగమబ్బుల
  కేమి సంబంధమో యేను గూడ
పొగమబ్బునై కొండ చిగురుకోసల మైన
  బురుజులపైన కొమ్ములకు పైన
వ్రాలిపోనో మధ్య వ్రీలిపోనో నేల
  రాలిపోనో గాలి తేలిపోనొ
నాయూహా చక్రసుందరపరిభ్రమణమై
  యీ పొగమబ్బుల నేవరించె
ఎన్ని పొగమబ్బులెఱింగిలే నేను మున్ను
తూర్పుకనుమలు విడుచు నిట్టూర్పులట్టి
విచటి యీ పొగమబ్బులే యెడదలోని
లలితము మదీయగీతి నేలా వెలార్చు!

విశ్వనాథ సత్యనారాయణ.

నైవేద్యము

తల్లి, నీయుత్సవముఁ గాంచఁ దరలినార
లనుఁగుఁ దనయులు నైవేద్య హస్తులగుచు;
ధన్యులెల్లరు నాత్మోచితంపుఁ గాన్క-
లర్పణము సేయవచ్చిరి; యందికొమ్మ.
స్వర్ణసుమముల నర్చన సలుపువారు
భాగ్యవంతులు నీపాద పద్మములకు;
ఏమి లేనట్టి భిక్షుకుండేని నేఁడు
కంటిక్రొన్నిటి ముత్యాల కాన్కలిడును.
పూజ్యు లధములు, ధనికులు పుట్టుబీద
లనెడి యెడలేక యెత్తిరి హారతులను;
భక్తిపరవశులైన యాప్రజలగీతి
దిక్కుదిక్కులయందుఁ బ్రతిధ్వనించు.
అమ్మరో! నీదు మందిర ప్రాంగణమున
మండుచున్నది కర్పూర ఖండగణము,
త్యాగపరిశుద్ధ మగు నాత్మఁ దలఁగిపోవు
కామమటు ధూమరేఖలు గడలుకొనఁగ.
ప్రొద్దుపొడుపున నీ పాదపూజ కొఱకు,
కవిని, తెచ్చితి దోసిటఁగన్నె పూలు;
బలివితర్దికనిరతంబు వెలుగునటుల
హృదయపు సుగంధదీప మర్పింతుఁ గొనుము

దువ్వూరి రామిరెడ్డి.

సేవ

మముఁగన్న భారతమాత మందిరమున
దివ్వెలై మన ముందామా, పైడి
దివ్వెలై మన ముందామా.

పరమపావనితల్లి పాదపూజల నాడు
పువ్వులై మన ముందామా, పొన్న
పువ్వులై మన ముందామా.

భారతీదేవి విపంచిక రవళించు
తంత్రులై మన ముందామా, దివ్య
తంత్రులై మన ముందామా.

జన్మభూమీశౌర్య సౌరభ్యములు చెల్లు
గీతలై మన ముందామా, భావ
గీతలై మన ముందామా.

కదన వీరులచేతి ఖడ్గధారలలోని
మెఱుపులై మన ముందామా, కాఱు
మెఱుపులై మన ముందామా.

దువ్వూరి రామిరెడ్డి.

పద్మనాభము

తెనుగు వీరుల విమలకీర్తి ప్రభావ
మతుల విజయప్రతాప శౌర్యప్రశస్తి
పోయెనకట! నిర్మూలమై పోయె నిచట
లంచగొండుల కుటిల కల్పనము వలన
మాతృదేశ విద్రోహుల మాయవలన.

నిర్నిరీక్ష్యప్రతాప సందీప్తి శాలి
పూసపాటి విజయరామ భూపమౌళి
తొలగి చనెనట సూర్యమండలము దాటి
విపుల సామంత గణపరివేష్టితుడయి.

వరదలై భూతముల మెడబంటిగాగ
శూరజన కంఠ నిర్గత శోణితమ్ము
పారెనీ పూతధాత్రి నిబ్బరము తొలగి
స్వర్గవాసులు రెప్పవాల్పకయె కాంచ.

అవ్వి భారతస్వాతంత్ర్య హరణయోగ
వాసరము తొట నాంధ్రసర్వ స్వతంత్ర

మాతృపూజ

రాజ్యలక్ష్మి పాశ్చాత్యుల ప్రాపుచేర
నిచట; దైవయోగమునకు నెదురు కలదె!

ఆ నితాంత కఠోర దృశ్యావలోక
నమున సహజార్ద్రమృదుల మానసము చెదర
కంటనీ ర్వెట్టి నిలువక కరగి పారు
నేటికిని సైత మీ గోస్తనీస్రవంతి.

భయద దాస్యవిశృంఖలా బంధితుడవు
ఓయి! జీవచ్ఛవాంధ్రుడా! ఒక్కమారు
బలుకని విమ్మట నింత కవోష్ణబాష్ప
మలినధార స్వాతంత్ర్య సంప్రాప్తి కొరకు.

పురిపండా అప్పలస్వామి.

దేశభక్తులు

చిరపరాధీన శృంఖలాచ్ఛేదమునకు
జీవితసుమాలె ధారవోసితిరి మీరు
కురియదే నేడు స్వర్గీయ కుసుమవృష్టి
శ్రీవిరాజిల్లు మీయోధ శిరము లందు.

బాధలే భాగ్యముగ నోడిబట్టజాలు
భారతాశ్రమ తరుణ తాపసులు మీరు
ఏ నిరంకుశు లేని బంధింప నింక
నిగళముల త్రెంచుకొనెడు సైనికులు మీరు.

స్వార్థలవమేని లేని మీ త్యాగ గరిమ
ప్రాకిపోయెను ఖండాంతరాల దాటి
ఇది స్వరాజ్య రమానవాభ్యుదయ వేళ
నభమె నినదించే విజయదుందుభుల మ్రోత.

పురిపండా అప్పలస్వామి.

ఉయ్యాలా! జంపాలా!

ఉయ్యాలా! జంపాలా! భారత నవజీవన బాలా!
పూరిత సత్యాగ్రహశీలా! పరిభవ దుఃఖిత పాంచాలా!
నీపురుడు - ఏ నెలలో - వెన్నెలల - క్రొన్నెలలో
నీపుట్టు - వెచ్చోట - మిన్నేట - మున్నేట— ఉయ్యాలా...
తొలినాటి - వేదాలు - పులివోని - చనుబాలు
మలినాటి - కావ్యాలు - కమ్మగు - జనగూళ్ళు ఉ...
శ్రీరామాయణకథలు - ఊకొన్న వాక్సుథలు
భారతగీతామృతము - చందాయె యమృతము? ఉ...
బుద్ధుడు నీసంబుద్ధి - యవనులోకో నీకుద్ది
మొగల్ మరాటుల్ చేబంతుల్ - రసపుత్రుల్ చేమంతుల్ ఉ...
పాశ్చాత్యమ్ మోహాంధమ్ - ప్రాచీనమ్ ప్రియబంధమ్
ఆధ్యాత్మమ్ కళ్యాణమ్ - స్వాతంత్ర్యమ్ శతమానమ్ ఉ...
నీ మొట్టు నీలాలు - నీచుట్టు నీరాలు
జడదొట్టు తలబ్రాలు - ఒడిగట్టు మగరాలు ఉ...
ముజ్జగపు దీవెనలు - ముప్పదికోటుల జనులు
జయజయవాద్యోన్నతులు - జేజేల హారతులు ఉ...

కవికొండల వేంకటరావు.

జాతీయ గీతిక

హిమగిరి శిఖరము - వింధ్యవసీంద్రము
కన్యాకుమారీ పదడిండీరము
స్ఫురితము - భరితము - చలితోల్లలితము
స్వాతంత్ర్యముచే - స్వాతంత్ర్యముచే
స్వాగతమనవోయ్, కని, పనివినవోయ్,
మనవోయ్, అనవోయ్, జయ్, జయ్, జయ్!

జాహ్నవి, గౌతమి, కృష్ణ, పినాకిని,
కావేరి, నర్మద యమునా సింధులు
అహర్నిశాదులు - ఒకటేగానము
కలలో - అలలో - అచేప్రయాణము
స్వాతంత్ర్యముకై - స్వాతంత్ర్యముకై
స్వాగతమనవోయ్, కని, పనివినవోయ్
మనవోయ్, అనవోయ్, జయ్, జయ్, జయ్.

గుజరాత్, వంగ, అంగ, మరాటా,
త్రిలింగ, తమ్మిళ, కళింగమును జను
లజరులు - అమరులు - అనామయులుగా
స్వాతంత్ర్యము హేయ్! స్వాతంత్ర్యము హేయ్!

మాతృపూజ

స్వాగతమనవోయ్, కని, పనివినవోయ్,
మనవోయ్, అనవోయ్, జయ్, జయ్, జయ్!

నౌరోజ్ తిలకులు, లజపద్దాసులు
దాని పథంబున, నలిగిన నాగిలిన
వెచ్చనినెత్తుటి దివిటీ వెలుగున
స్వాతంత్ర్యాంబదె! - స్వాతంత్ర్యాంబదె!
స్వాగతమనవోయ్, కని, పనివినవోయ్
మనవోయ్, అనవోయ్, జయ్, జయ్, జయ్;

ఇంగ్లం డమెరిక, స్వీడన్, స్విట్జు,
జపాను, జర్మని, కీచు, పరాసు,
అంబ విశ్వకళ కభివాదన మిడు
స్వాతంత్ర్యమురా, స్వాతంత్ర్యమురా
స్వాగతమనవోయ్, కని, పనివినవోయ్,
మనవోయ్, అనవోయ్, జయ్, జయ్, జయ్!

కవికొండల వేంకటరావు.

నా జన్మభూమి

౧

నా జన్మభూ మేదిరా
బాపుజీ !
నాముద్దు తో టేదిరా ?
నాకోకిల మ్మేది, నాపూలమేడేది,
నారాశిఖిణేది, నావలపుపాటేది.
కలలోని సిరులాయెరా
బాపుజీ
కారడవిపాలైతిరా !

౨

నాయేటి లంకేదిరా
బాపుజీ !
నాయాలమం దేదిరా !
నామేని పొంగేది, నామనసు పరుగేది
నాగస్వర మ్మేది, నాయేల పా టేది ?
కాలమి ట్లైపోయెరా
బాపుజీ
కన్నీరె యే రాయెరా !

మాతృపూజ

ఏనాటి కథలాయెరా ?

బాపుజీ !

ఈజీవ మెటునిల్చెరా ?

నాప్రేమ గెలిచేనా ? నాతోట పూసేనా ?

నావీణ మ్రోగేనా ? నాపాట పాడేనా ?

నాపాలిప్రభు వేడిరా ?

బాపుజీ !

నాకృష్ణు డేమాయెరా ?

తురగా వేంకటరామయ్య.

దొరవు నీ వయ్యేదవురా!

పరమశివుడే తండ్రిరా! ఈ
ప్రకృతిసుందరి తల్లిరా!
పాడియావులు పంటపొలములు
భాగ్యములు రాజ్యములురా!

గున్నరా ఈ భరతభూమిని
తొలుకరించిన పుణ్యభూమిని
కరువులేని స్వర్గరాజ్యపు
దొరవు నీ వయ్యేదవురా!

కాలమే తలక్రిందుగానీ
కాలయముడే యేలుకోనీ
నీవు నీగోవులును శాశ్వత
జీవులై యుండేవు గదరా! దొ...

పాడు నేలే లేదురా! నీ
భావమే బీడాయెరా!
పరిమళించే తోట పెంచీ
పరమశివు నాడింపరా! దొ...

మాతృపూజ

గాలివెలుగులు జూడరా! మే
ఘాల వర్షము నడుగరా!
సూర్యచంద్రుల గమన లీలా
శోభలను దిలకింపరా! దు...

ఏటి లంకల మేతమేసీ
పూతగిల్లిన జోడు గిత్తల
పైడి నాగటి కర్రులో జీ
వాల జీవిత ముండె నౌరా! దు...

పైరులను గాచేటి సుందరి
ప్రకృతితో వెలిగేనురా! ఆ
మేడలో వర్తించు రాణికే
కూడుగుడ్డలు దూర మగురా! దు...

ఆలుమగలూ జోడు గూడీ
ఆడుకొంటూ పాడుకొంటూ
జీవకాంతుల వెలుగు సస్య
శ్రీలలో విహరించె దరురా! దు...

మాతృపూజ

శుభద మగు 'రాట్నంపు' శ్రుతితో
సుందరీమణి పాడుచుంటే
పొంగుతూ ఆడేటి బిడ్డలే
భూము లన్ని యేలెదరురా! దు...

కత్తికలములు వ్రాలెరా! నీ
కష్టమే గెలిచేనురా!
ప్రకృతిపురుషుల ప్రతినిధులు మీ
ప్రభుత యే నిత్యమ్మురా!

దున్నరా ఈ భరతభూమిని
తొలకరించిన పుణ్యభూమిని
కరువులేని స్వర్గరాజ్యపు
దొరవు నీవయ్యె దవురా!

తురగా వేంకటరామయ్య.

మా గాంధి

కొల్లాయి గట్టితేనేమి ?
మా గాంధి,
కోమటై పుట్టితే నేమి ?
వెన్నపూసా మనసు
కన్నతల్లీ ప్రేమ
పండంటి మోముపై బ్రహ్మతేజస్సూ ! కొ.

నాల్గు పరకల పిలక
నాట్యమాడే పిలక,
నాలుగూ వేదాల నాణ్యమెఱిగిన పిలక ! కొ.

బోసి నో ర్విప్పితే
ముత్యాల తొలకరే,
చిరునవ్వు నవ్వితే వరహాల వర్షమే ! కొ.
కౌశికుడు క్షత్రియుడు
కాలేద బ్రహ్మఋషి
నేడు కోమటిబిడ్డకూడ బ్రహ్మఋషాయె కొ.

కొల్లాయి గట్టితే నేమి ?
మా గాంధి,
కోమటై పుట్టితే నేమి ?

బసవరాజు వేంకటప్పారావు.

దుందుభి ధ్వానము

చాటవే! — దుందుభి! — చాటవే! —

౧

చేదుపువ్వుఁ బంచదారకుఁ
జేరఁదీసి గ్రహించు నార్యుల
వాదములలో భేదభావము
లేదు లేనేలేదు లేదని— చాటవే—

౨

దారుణక్రియలెన్ని చూపిన
నోరు పనియెడి మూలమంత్రము
గోరు ముద్దలఁ గోడ నేర్చిన
భారతీయులు భయము పడరని— చాటవే—

3

నల్లమఘుగులు నింపఁ గురిసెడి
బొల్లిమబ్బుల దుర్లఁగొట్టెడి
చల్లగాడ్పులు భరతభూముల
నెల్లదిక్కుల నల్లుకొనెనని— చాటవే—

౪

ప్రేమసింధు-తరంగములలో
సామగానము వెడలె భారత

మాతృపూజ

భూమిలోఁ గలవార లందఱు
సోమయాజుల వారలైరని— చాటవే—

౫


నిప్పుఁగొండలనుండి పన్ని
రుప్పతిల్లఁగఁ జేయు మంత్రము
తప్పకుండఁగ నెల్ల హైందవు
లొప్పఁజెప్పఁగ రండురండని— చాటవే—

౬

చల్లచల్లఁగ జాతి దుర్మతి
తెల్లమొగమై పోవుచుండెను
మెల్లమెల్లఁగ మేలుకొండో
తెల్లవాఱెన దంచు నెల్లెడ— చాటవే—

వేంకట పార్వతీశ్వరకవులు.

ప్రథమ పాదానుక్రమణిక.



కవితా సమితి గ్రంథావళి

౧ ప్రభవ

ఖండకావ్యము

౦-౮-౦

శ్రీ - శ్రీనివాసరావు.

౨ నందకుమారవధ

చైతుసింగు చరిత్ర

౦-౮-౦

మొసలికంటి సంజీవరావు.

3 ఉత్కల పతనము

నాటకము

పురిపండా అప్పలస్వామి.

౧ వార్షిక సంచిక

౧-౦-౦

౨ వైశాఖి

౧-౦-౦.

కవితా సమితి,

విశాఖపట్టణము.